అడల్ట్స్ ఓన్లీ కథ

# దోబూచులాట

పడగ్గది నిశ్శబ్దమయింది. మంచం నిట్టూర్చింది. నీలి బల్బు విచారాన్ని వ్యక్తం చేసింది. అగరొత్తుల పరిమళాలు అనాథలుగా మారాయి. మల్లెలు మాటరాని మౌనాన్ని ఆశ్రయించాయి. శృంగారానికి శృంగభంగమైంది. స్పర్శకు ఎడబాటు మొదలయింది. దోబూచులాట మొదలైంది.

★ ★ ★

స్నానం చేస్తోంది సత్యభామ. షవర్ ధార ఆమె అనాచ్ఛాదిత అందాలను చూసి వేడెక్కింది. స్టాండ్ మీద వున్న నైటీ ఎప్పుడెప్పుడు ఆమెను వాటేసుకుందామా.. అని ఎదురుచూస్తోంది. అయినా సత్యభామ అనబడే సత్యలో ఏ ఫీలింగ్సూ లేవు.

పెళ్ళయిన ఏడేళ్ళకే ఎడబాటా?

తమ మధ్య శృంగార జీవితానికి భంగపాటా?

ఏమిటీ పాట్లు?

ఆమెలో ఆలోచనలు షవర్ ధారని మించి వేగంగా కిందికి జరుగుతున్నాయి. తలను ముద్దాడిన నీటిధార పెదవులను చేరి ముద్దాడాలని ఆశపడి, కంఠాన్ని చేరి, కౌగిలించుకోవాలని కోరికపడి, ఎదను చేరి, అతుక్కుపోవాలని వేగిరపడి ఆపై జారుతూ చిన్నపాటి ఉద్వేగానికి లోనై... తపీమని ఆమె పాదాల మీద చతికిలపడి నేల మీదికి జారింది సత్య ఆలోచనలా...

★ ★ ★

నైటీలోకి మారి నిస్త్రాణగా బెడ్ మీద వాలింది. వెల్లకిలా పడుకుంది. బోర్లా పడుకుంది. ఓ పక్కకు తిరిగింది. అయినా ఆమె శరీరానికి స్వాంతన కలగడం లేదు. ఆమె మనసుకు తగిలిన గాయానికి ఉపశమనం లేదు.

ఏడేళ్ళు.. ఏడు క్షణాలే అయ్యాయి. కానీ ఇప్పుడిప్పుడే-ఈమధ్యే శ్రీచంద్రలో నిరాసక్తత... అది తన మీద ప్రేమ తగ్గడం వల్ల కాకపోవచ్చు. వృత్తిపరమైన బిజీ వల్ల కావచ్చు... అలసట వల్ల కావచ్చు... లేదా సెవన్ యియర్స్ ఇచ్‌లా... అతనికి మరో అమ్మాయి మీద... ఛ ఛ ఛ... ఆ ఆలోచననే భరించలేకపోతోంది.

సత్యకు భర్త అంటే యిష్టం. అతని ప్రెజెన్స్‌ని ఎప్పుడూ మిస్సవ్వదు. భర్త కౌగిలి సెక్యూర్డ్ జోన్‌లా భావిస్తుంది. భర్త స్పర్శను గొప్ప ప్లేవర్‌లా ఫీలవుతుంది.


రాత్రి, పగలు తేడా తెలియదు. బెడ్‌రూమా? కిచెనా? షవర్ బాతా... అన్న ఆలోచన లేదు. కార్పెటా? నేలమీదా? మంచమా? అన్న మీమాంస అక్కర్లేదు. ఎప్పుడైనా, ఎలాగైనా తనను చుట్టేసే తన మొగుడు... ఈమధ్య నిర్లిప్తంగా వుంటున్నాడు. పడగ్గదిలో, మంచమ్మీద... అటు తను, ఇటు అతను.. అలిసిపోయి నిద్రలోకి జారుకుంటూ ఓ గుడ్‌నైట్ చెబుతాడు. ఆ క్షణమే అతడ్ని తన వైపు లాక్కొని గట్టిగా హత్తుకొని పడుకోవాలని వుంటుంది.

ఈ ప్రపంచంలో భార్యాభర్తల మధ్య క్రమక్రమంగా సన్నగిల్లుతోన్న శృంగార వాంఛ గురించి ఆమె సర్వేలు చదివింది. భర్త సామీప్యం దూరమైందని బాధపడే బేల కాదు. భర్తను అర్థం చేసుకోగలదు. మగాళ్ళ సైకాలజీ, మగాడి సైకాలజీ ఆమెకు క్షుణ్ణంగా తెలుసు.

అందుకే మొదలెట్టింది ఆట.. దోబూచులాట.

★ ★ ★

శ్రీచంద్ర క్యాబిన్‌లో కూర్చొని ఆలోచిస్తున్నాడు. అతనిలో ఏదో లోన్లీనెస్.. పని ఒత్తిడి వల్లా.... కెరీర్ పట్ల ఓవర్ యాంక్షన్ వల్లా... అతని



ముచ్చర్ల రజనీ శకుంతల

కేమీ అర్థం కావడం లేదు.

తను ఇదివరలా సత్యతో క్లోజ్‌గా వుండలేకపోతున్నాడు. ఒక్క క్షణమైనా ఆమెను వదిలి వుండలేని తను...ఎందుకో...

మంచమ్మీద అటు తిరిగి పడుకుంటున్నాడు. ఆమె టచ్ లేకుండా ఊపిరి కూడా విడవలేని తను..ఎందుకిలా ప్రవర్తిస్తున్నాడు? కరెక్ట్‌గా చెప్పాలంటే...తనకు సెక్స్ మీద ఆసక్తి ఎందుకు తగ్గుతోంది? అలా ఆలోచిస్తూ వుండగానే అతని మొబైల్ రింగయింది. మెసేజ్ రింగ్ అది. వెంటనే మెసేజ్ చూసుకున్నాడు. ''మీరు చాలా అందంగా వున్నారు. ఎస్పెషల్లీ ఈరోజు'' తెలుగు భావంతో..ఇంగ్లీష్ అక్షరాలు.

ఒక్క క్షణం విస్మయం..తన వంక తనే నమ్మలేనట్టు చూసుకున్నాడు. ఈ మెసేజ్ ఎవరు పంపించారు? కింద పేరు లేదు. మెసేజ్ పంపిన నెంబర్ చూసాడు కొత్త నెంబర్..తనకు తెలియని నెంబర్.

★ ★ ★

లంచ్ చేస్తున్నాడు. సత్య ఇష్టంగా పంపిన క్యారేజ్...రోజూ తనే వండి పంపుతుంది. తన కోసం వేడిగా చేసి పంపించింది. బ్రెడ్ ఆమ్లెట్....బ్రెడ్ ఆమ్లెట్ చూడగానే సత్య గుర్తొచ్చింది.

పెళ్ళయిన కొత్తలో వైజాగ్ వెళ్తుంటే, విజయవాడలో ట్రెయిన్ ఆగినప్పుడు దిగి, బ్రెడ్ ఆమ్లెట్ తెచ్చాడు తను. సత్య నిద్రపోతోంది. ఏసీకి వణికిపోతోంది. సగం బ్రెడ్ ఆమ్లెట్ తిని, సగం సత్యకు తినిపిస్తుంటే అలానే తనని మీదికి లాక్కుంది. బ్రెడ్ ఆమ్లెట్ సగం ఆమె పెదవుల మధ్య మరో సగం తన పెదవుల మధ్య...ఆ క్షణం రెండూ ప్లస్ రెండూ నాలుగు పెదవులు కలుసుకున్నాయి.

కోచ్‌లో అంతా నిద్రపోతున్నారు.

అతని ఆలోచనలను డిస్టర్బ్ చేస్తూ మొబైల్‌లో మెసేజ్ రింగ్...''మీ పెదవులు అమ్మాయిల పెదవుల్లా వున్నాయి. వాటిని నా పంటి మధ్య బిగించాలని వుంది. విత్ యువర్ పర్మిషన్'' ఒక్క క్షణం చుట్టూ చూసాడు. ఎవరిస్తున్నట్టు? అతనిలో డిస్టర్బెన్స్...

★ ★ ★

సాయంత్రం ఆఫీసు వదిలేక చౌరస్తాలో ఆగి, మల్లెపూలు తీసుకున్నాడు సత్య కోసం. అప్పుడే మొబైల్‌లో మెసేజ్ రింగ్.

''మల్లెపూలు నాక్కూడా తీసుకోకూడదూ...మీకోసం ఆ పూలు పెట్టుకుంటాను. అవి వాడే వరకూ మిమ్మల్ని వదలను. ఒట్టు..''

చుట్టూ చూసాడు శ్రీచంద్ర. తనను ఎవరో అబ్జర్వ్ చేస్తున్నారు. ఎవరై వుంటారు? అప్రయత్నంగా మరో మూరెడు మల్లెపూలు తీసుకున్నాడు.

నిజంగా ఆ అమ్మాయి ఎవరు?

అందంగా వుంటుందా?

కామన్‌గా వుండే మెన్ మెంటాల్టీ...

★ ★ ★

''అదేంటి..ఈ వేళ రెండు మల్లెపూల కవర్లున్నాయి?'' అడిగింది భర్త వంక చూస్తూ సత్య.

భార్య వంక చూసాడు. సత్యతో అబద్ధం చెప్పాలనిపించలేదు. అలా అని నిజం చెప్పలేదు. సత్యతో ఎప్పుడూ అబద్ధం చెప్పలేదు. పెళ్ళయిన కొత్తలో ''నీకు చెల్లెళ్ళు వుంటే బావుండు'' మరదళ్ళతో సరసం సరదాగా వుంటుందని తను సరదాగా అన్నప్పుడు...నవ్వి వూర్కొని, మూడో రోజు ముంబయిలో వున్న కజిన్‌ని పిలిపించి, చెవిలో సీక్రెట్‌గా చెప్పింది.

''తను కూడా మీకు మరదలి వరసే..తను మీకన్నా ఫాస్ట్. మీ సరసానికి గ్రీన్ సిగ్నలే అనుకోండి'' అంది.

'భర్తను ఇంతగా ప్రేమించే వాళ్ళు కూడా వుంటారా?' అనిపించింది.

★ ★ ★

ఆ రాత్రి అలా ఆలోచిస్తూనే పడుకున్నాడు. సత్య మల్లెపూల గురించి రెట్టించలేదు. కానీ అర్ధరాత్రి పదకొండు గంటలకు మెసేజ్..ఉలిక్కిపడి మెసేజ్ చదువుకున్నాడు.

''ఈ టైంలో మీ పక్కన నేనుంటే, మీకు ఫైర్‌ప్లేస్ అవసరం వుండదు. ఐ మిస్ యూ..నోనో యూ మిస్స్‌డ్ మీ..'' అన్న మెసేజ్.

కంగారుగా భార్య వంక చూసాడు. లక్కీగా తను లేదు.

బాత్రూంలో వున్నట్టు నీళ్ళ శబ్దం. థాంక్ గాడ్. బతికిపోయాను అనుకున్నాడు.

ఆ రాత్రంతా అపరిచిత అమ్మాయి యస్సెమెస్ జ్ఞాపకాలే.

బ్రేక్ ఫాస్ట్ చేస్తోంటే మెసేజ్. ''ఒళ్ళో కూచొని మీకు బ్రేక్ ఫాస్ట్ తినిపించాలని వుంది'' సత్య కిచెన్‌లో దోశలు వేస్తోంది.

అతను మెసేజ్ వచ్చిన ప్రతీసారి డిస్టర్బ్ అవుతున్నాడు. మెసేజ్‌లో అందమైన భావాలు..రొమాంటిక్ మాటలు..తన మనసును, శరీరాన్ని రెచ్చగొట్టే సందేశాలు...రొమాంటిక్ జోకులు...అడల్ట్స్ ఓన్లీ కబుర్లు.. సెక్సీ విషయాలు...అతడ్ని ఏడేళ్ళు వెనక్కి వెడుతున్నాయి.

ఇక అతను ఆగలేకపోయాడు. మెసేజ్ వచ్చిన నెంబర్‌కు ఫోన్ చేసాడు. ఫోన్ ఆన్సర్ చేయలేదు. కానీ మళ్ళీ మెసేజ్.

''మన మధ్య మాటలు వద్దు. చేతలే..మీరు 'ఊ' అనండి.

## ఆయేషా ఆనందం

**• ఆయేషా టకియాకి మంచి చాన్స్ వచ్చిందిప్పుడు. శ్రీదేవి భర్త బోనీకపూర్ తెలుగు 'పోకిరి'ని హిందీలో 'వాంటెడ్ డెడ్ అండ్ అలైవ్' పేరుతో నిర్మిస్తున్నాడు. ఇందులో హీరో సల్మాన్ ఖాన్ పక్కన హీరోయిన్‌గా ఎవరా? అని ఇంత కాలం ఆలోచిస్తూ వచ్చిన బోనీకపూర్ ఆయేషా టకియాని ఎన్నిక చేశాడు. కంగనా రనౌత్, దీపికా పదుకొనే లాంటి కుర్ర భామల పేర్లు కూడా పరిశీలించిన బోనీ చివరికి ఆయేషా అయితే బావుంటుందని నిర్ణయించుకున్నాట్ట. సల్మాన్ ఖాన్‌తో ఈ సినిమా ద్వారా తొలిసారిగా నటిస్తున్న ఆయేషా తనకి ఇంత మంచి చాన్స్ రావడంపై తెగ సంబరపడుతోంది.**




మీరు ఊహూ... అనేంత వరకూ మిమ్మల్ని వదిలిపెట్టను... అందమైన నా ఫిజిక్ మీదొట్టు..''

★ ★ ★

అతనిలో మెల్లమెల్లగా రొమాంటిక్ ఫీలింగ్స్ తిరిగి మొదలవుతున్నాయి. ఆఫీస్ వర్క్ తగ్గించుకున్నాడు. పెళ్ళయిన కొత్తలో వుండే రొమాంటిక్ ఫీలింగ్స్‌ని తిరిగి రీ-ఛార్జీ చేసుకున్నాడు.

ఆ రాత్రి చాలా గ్యాప్ తర్వాత సత్యను దగ్గరకు తీసుకున్నాడు. రెండు అనాచ్ఛాదిత దేహాల మధ్య...రోజుల పర్యంతపు ఎడబాటును దహించి వేసే రోమాంచిత క్రీడ మొదలయ్యేక, అతను పెదవుల మీద చెమటను సృష్టించేక, ఆమె అతడికి యాక్టివ్ పార్టనర్ అయ్యేక... అప్పుడు ఒకరికొకరు ఆదమరిచి హత్తుకొని పడుకునే వేళ..మెసేజ్..ఉలిక్కిపడి మెసేజ్ చదివాడు శ్రీచంద్ర.

'మీ కోసం నేనూ, ప్లీజ్...నిద్రరావడం లేదు..' వెంటనే అప్పటి వరకూ వచ్చిన మెసేజ్‌లను ఎరేజ్ చేసి, సత్యను దగ్గరకు లాక్కున్నాడు మరోసారి ఫైర్‌ప్లేస్‌ని రాజేసేందుకు.




★ ★ ★

''మీ ఫోన్'' ఆఫీసుకు వెళ్తుంటే మొగుడ్ని మీదికి లాక్కొని, గట్టిగా వాటేసుకొని చెప్పింది.

'ఆ మొబైల్ మారుస్తున్నాను. డిస్టర్బెన్స్ మెసేజ్‌లు ఎక్కువయ్యాయి. మొబైల్ ఆఫ్ చేసి, బీరువాలో పెట్టేయ్'' చెప్పాడు శ్రీచంద్ర.

ఎందుకని అడగలేదు. ఎందుకనో శ్రీచంద్ర చెప్పలేదు. ఆ మొబైల్‌ని విసిరేయాలని వున్నా ఆ మెసేజ్‌ల వల్లే తను తిరిగి సత్యకి దగ్గరయ్యాడు.

★ ★ ★

భర్త ఆఫీసుకు వెళ్ళేక ఈమధ్యే కొత్తగా భర్త కోసమే అతడికి తెలియకుండా కొన్న కొత్త మొబైల్‌ని బీరువాలో భర్త మొబైల్ పక్కనే పెట్టింది. అందులోని ఔట్‌గోయింగ్ మెసేజ్‌లను ఎరేజ్ చేసింది.

పెళ్ళయ్యేక ఏ మగాడైనా కొద్ది కొద్దిగా మారొచ్చు. శృంగార జీవితం పట్ల మక్కువ తగ్గొచ్చు. ఇతరుల పట్ల ఆకర్షణ పెరగొచ్చు. కారణం ఏదైనా భర్తలోని రొమాంటిక్ ఫీలింగ్స్‌ని తిరిగి రీఛార్జ్ చేయడానికే చిన్న ఆట. దోబూచులాట మొదలెట్టింది.

భర్తకు తెలియకుండా మొబైల్ కొని మెసేజ్‌లు పంపించింది. భర్తలోని సిన్సియార్టీ తెలుసు. అతనికి తన మీదున్న ప్రేమ తెలుసు. అందుకే అతనిలో రొమాంటిక్ ఫీలింగ్స్‌ని రీ-ఛార్జి చేసింది. తనను తను రీచార్చి చేసుకుంది. ఈ అందమైన దోబూచులాట ఎలా వుంది?

☆

Pigeon™
The new style of cooking

# గొప్ప మార్పిడి అవకాశం

పాత కుక్కర్లకు క్రొత్త కుక్కరు ఏ సైజు దైనా




3 లీ. Rs.195 మాత్రమే*



| Size | 3Ltr | 5Ltr | 7.5Ltr | 10Ltr | 12Ltr |
|---|---|---|---|---|---|
| MRP | 695 | 895 | 1025 | 1145 | 1245 |
| Your Old Cooker Size | Price Against Exchange | | | | |
| Sr. (7.5 ltr & above) | 195 | 395 | 525 | 645 | 745 |
| Jr. (5-7 Ltr) | 295 | 495 | 625 | 745 | 845 |
| Mini (3-4.5 Ltr) | 395 | 595 | 725 | 845 | 945 |

పాత అల్యుమినియం కుక్కర్లకు క్రొత్త కుక్కర్లు ఏ సైజు దైనా ఎలాగున్నా. ఈ ఆఫరు ఆంధ్ర ప్రదేశ్‌కు మాత్రమె పరిమితము

* On exchange. Conditions apply.

Quality Products from Stovekraft Top Quality. Unbeatable Offers. ISO 9001-2000 Certified

SOLE DISTRIBUTOR FOR ANDHRA PRADESH: VIJAYA AGENCIES PVT LTD. VIJAYAWADA - 0866-2436026
HYDERABAD - 040-27605775 VISHAKAPATNAM - 0891-2541247.